# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు



అమరావతి: ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లళ్లైను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని

ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ పక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

# గ్లోబల్ సమమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు



హైదరాబాద్: గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత – బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ




హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపురాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే

మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

# ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి.జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ–డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్టేషన్ కింద వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి చుట్టుపక్కల జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఈవీ బస్సులను ప్రారంభం చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బస్సుల విస్తరణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీ వ్యవస్థ లాభాల బాట పట్టిందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇస్తూ, వారి సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కారమవు తాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్, ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని.. వారందరికీ అభినందనలు చెప్పారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు.. రూ.8,500 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారన్నారు. హాస్పిటల్స్, దేవాలయాలు, ఉద్యోగులు, బంధువుల ఇంటికి, స్కూళ్లకు రాకపోకలు సాగించారన్నారు. దేవాదాయ శాఖ ఆదాయం మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిందన్నారు. రెండేళ్లలో ప్రస్తుతమున్న 40శాతం బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని.. ఆర్టీసీలో కొత్త రక్తం వస్తుందన్నారు. కొత్తగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్స్ వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానుల చేసిందన్నారు. ఢిల్లీ లో నివాస యోగ్యం లేకుండా

కాలుష్యం ఉన్న పరిస్థితి ఉందని.. ఇక్కడ అలాంటి పరిస్థితి రాకుండా రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చిందన్నారు.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం



హైదరాబాద్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.

ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# ఒకవైపు సంక్షోభం ఉంటే.. టికెట్ ధర రూ.40వేలా..?: కేంద్రానికి హైకోర్టు ప్రశ్న

దిల్లీ: ఇండిగో సంక్షోభంపై దిల్లీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. అసలు ఈ సంక్షోభం ఎందుకు తలెత్తిందని కేంద్రాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇలాంటి సమయంలో విమాన టికెట్ ధరలు అమాంతం ఎందుకు పెరిగాయని అడిగింది. "ఒకవైపు సంక్షోభం కొనసాగుతుంటే.. దాని నుంచి ప్రయోజనం పొందేందుకు ఇతర విమానయాన సంస్థలకు అనుమతి ఎలా లభించింది. టికెట్ ధర రూ. 40వేల వరకు ఎలా వెళ్లింది..? ఇదంతా ఎలా జరిగింది" అని కోర్టు ప్రశ్నించింది ఇండిగో వందల సంఖ్యలో సర్వీసుల్ని రద్దు చేయడంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఆ ఎఫెక్ట్‌తో ఇతర విమానయాన సంస్థల్లో టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి. సాధారణ రోజులతో పోలిస్తే టికెట్ ధరలు దాదాపు రెండు, మూడు రెట్లు పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# పల్లెలే దేశానికి వెన్నెముక

అమరావతి: పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ–పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి

పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా ఆధ్వర్యంలో

:కోటి సంతకాల కరపత్రాలను నంద్యాల వైసీపీ కార్యాలయానికి తరలింపు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 10:**




మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణపై ఇంతటితో ఉద్యమాలు ఆగవు ముందు ముందు కూడా ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉద్రుక్తం చేస్తాం అని వైసిపి నందికొట్కూరు ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 60వేలు కోటి సంతకాల కరపత్రాలను సేకరించి నందికొట్కూరు పటేల్ సెంటర్లో డాక్టర్ సుధీర్ దారా ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులతో కలిసి నంద్యాల వైసిపి కార్యాలయం తరలించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉచిత వైద్యం విద్య కొరకు 17 మెడికల్ కాలేజీలు ప్రవేశపెట్టి ఐదు మెడికల్ కాలేజీలోనూ పూర్తి చేయడం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుకరణం చేయడంతో బడుగు బలహీన విద్యార్థులకు అందకుండా పోతుంది అన్నారు. ప్రభుత్వ వైద్య విద్య వల్ల ప్రతి గ్రామములో ఒక ఎంబిబిఎస్ డాక్టర్ వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని వైస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం అన్నారు. ప్రైవేటీకరణ వల్ల టిడిపి శ్రేణులకు వారి బంధు వర్గానికి ఆదాయం చేకూరుతుంది తప్ప వైద్య విద్య ప్రజారోగ్యం క్షీణిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జబ్బర్ ,పగిడ్యాల మండల కన్వీనర్ పూల్యాల నాగిరెడ్డి, నందికొట్కూరు పట్టణ అధ్యక్షులు మన్సూర్ రాష్ట్ర నాయకులు జబ్బర్, మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య వైసీపీ నాయకులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండ మండలంలో పుచ్చకాయల మాడ గ్రామ శివారులో ఏపీ మోడల్ స్కూల్ (PM Shree) నందు సాయి హెల్త్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది

ఈ కార్యక్రమానికి ఏ వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**







. పత్తికొండ డిసెంబర్ 10 బుధవారం అధ్యక్షతన మరియు జిల్లా భూసార పరీక్ష కేంద్రం కర్నూలు జి హరిప్రియ వ్యవసాయ అధికారిని మరియు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కర్నూల్ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ మారుతి యశ్వంత్ పాల్గొన్నారు స్కూల్ నందు 8 %ష్ట్ర 9ష్ట్ర 10ష్ట్ర% ఇంటర్ విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ మరియు భూసార పరీక్ష ఆవశ్యకతపై విద్యార్థులకి శిక్షణ కార్యక్రమం నిర్వహించి భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించే పద్ధతిని డెమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది భూసార పరీక్ష పై విద్యార్థులకు వాటి ప్రయోజనాలు మరియు పంటలు సాగు చేసేటప్పుడు ఎరువుల యాజమాన్యం మోతాదు వాటిపై విద్యార్థులకు తెలియజేస్తూ మట్టి నమూనా సేకరించి పరీక్ష చేయించుకోవడం వలన పంటను బట్టి తగిన మోతాదులు వాడటానికి ఉపయోగపడే విధంగా మట్టి నమూనా ప్రయోజనాల గురించి తెలియజేస్తూ పంట పూర్తి అయిన తర్వాత పంట అవశేషాలను పొలంలో కాల్చకుండా ఎరువుగా తయారు చేసుకొని పొలంలో వాడుకునే విధంగా అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు సైన్స్ టీచర్ విగ్నేష్ మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్ రైతు సేవ కేంద్రం సిబ్బంది శివలింగ శివప్రసాద్ రైతులు పాల్గొన్నారు వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి పత్తికొండ

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !-

లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# రక్షణ భద్రత లేకుండా ఎం ఆర్ సి బిల్డింగ్ పనులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 10:**



నందికొట్కూరు పట్టణంలోని విఆర్‌ఆర్ నగర్ లో ఎంపీపీ పాఠశాల నందు ఎం ఆర్ సి బిల్డింగ్ పనులు జరుగుతుండగా వారు ఎటువంటి రక్షణా మరియు భద్రతా వలయాలు లేకుండా బిల్డర్స్ నిర్మాణం చేపట్టడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది కి గురవుతున్నారు. పని చేసే సమయం లో సిమెంట్ దుమ్ము రూపం లో తరగతి గదుల్లోకి చొచ్చుకు వెళ్ళి విద్యార్థుల కు ప్రాణహాని కలిగే ప్రమాదం ఉంది ఎస్ ఎం సి చైర్మన్ నవీన్ కుమార్ యాదవ్ బి ఆర్ ఆర్ నగర్ టిడిపి ఇన్చార్జి బ్రహ్మయ్య చారి మరియు పట్టణ ఆర్గనైజేషన్ సెక్రటరీ శీలం గోవర్ధన గిరి.లు విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి మండల విద్యాశాఖాధికారి రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి అని ఆదేశాలు జారీ చేశారు.

# కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేసిన :రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 10:**



కర్నూలు పట్టణంలోని, ఆయన కార్యాలయంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ను ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్-జి.నాగముని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం చేతికి అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో అనేక అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోకారి, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి




**గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం**

**సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం**

**స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు**

**గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్**

హైదరాబాద్:హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.'గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సీవ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్టప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం'

# వ్యవసాయ కార్మికుల కోసం చట్టం తేవాలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 10 :**



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. బుధవారం నందికొట్కూరు మున్సిపాలిటీ జై కిసాన్ పార్కులో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలు కొంగర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసా కార్మికులు రెక్కల కష్టం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని వీరికి సరైన వేతనాలు అందకపోగా దుర్భరమైన జీవితం గడుపుతున్నారని మీరు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఎలాంటి భరోసా కల్పించడం లేదని వారు ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు 600 వేతనం ఇవ్వాలని, పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, వ్యవసాయ కార్మికులకు ఐదు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఐదు లక్షలతో ప్రభుత్వమే పక్క గృహాలు నిర్మించే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రజా పంపిణీ ద్వారా 15 రకాల నిత్యవసర సరుకులు అందించాలని వారు కోరారు, భూమిలేని పేదలకు కుటుంబానికి రెండు ఎకరాలు భూ పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, సమస్యల పరిష్కారం కోసం ఉపాధి కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని నూతనంగా 17 మందితో ఏగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు, మహిళా సంఘం కార్యదర్శి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,రైతు సంఘం మండల అధ్యక్షుడు కే తారేష్ , కెవిపిఎస్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధన జేపిసి కమిటీ కు మద్దతు తెలిపిన బీఎస్పి నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు డిసెంబర్ 10 బుధవారం పట్టణం నందు వైయస్సార్ సర్కిల్ నందు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన ఆదోని జిల్లా సాధన జేఏసీ కమిటీకి బహుజన సమాజ్ పార్టీ అధ్యర్యంలో మద్దతు తెలిపిన అనంతరం రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీ నారాయణ
మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ఆదోని ఏరియా ఏదైతే ఉందో పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఆలూరు, ఆదోని, పత్తికొండ, నియోజకవర్గం కరువు ప్రాంతాలు అదేవిధంగా ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గలు ఈ ఐదు నియోజకవర్గాల నుంచి ప్రజలందరూ కూడా వలసలు వెళ్లే పరిస్థితి నేటికీ కొనసాగుతూ ఉంది.అదేవిధంగా విద్య, వైద్య పరంగా ఈ ప్రాంతమంత వెనకబడి ఉంది ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం నుంచి శ్రీశైలం వరకు రైల్వే లైన్ నిర్మాణం ఇప్పటివరకు మొదలు పెట్టకపోవడం అదేవిధంగా వేదవతి గుండ్రేవుల ప్రాజెక్టులు ఇప్పటికీ కూడా రాజోలి బండ కుడి కాలువను కూడా ఇప్పటివరకు కూడా మొదలు పెట్టకపోవడం అనేది ఈ ప్రాంతం పట్ల పాలకులుకున్న నిర్లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికీ ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించకుండా ప్రజలు డిమాండ్ చేసే స్థితికి తీసుకురావడం అనేది వీళ్ళ నిర్లక్ష్యం కాబట్టి ఆదోని ప్రాంతాన్ని వెంటనే జిల్లాగా ప్రకటించి ఈ ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఏవైతే పెండింగ్లో ఉన్నాయో అవన్నీ కూడా కంప్లీట్ చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అదేవిధంగా లోకేష్ బాబు కూడా ఈ విషయమై శ్రద్ధ తీసుకొని వెంటనే జిల్లా ప్రకటించాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు ఇక్కడ జేఏసీ నాయకులు అందరూ కూడా ఎవరైతే రిలే నిరాహార దీక్షలకు పునుకున్నారో వారికి ముందు, ముందు చేయబోయే ఎటువంటి కార్యక్రమాలకైనా బహుజన సమాజ్ పార్టీ మద్దతు ఇస్తుందని నాయకులు అందరూ కూడా మేము వెన్నంటి ఉంటామని తెలియజేయడం జరిగింది.కాబట్టి ఈ విషయాలని దృష్టిలో పెట్టుకొని అన్ని నియోజకవర్గ ప్రాంతాలలో ఈ ఉద్యమము మొదలైంది మరి దీనిని నిర్లక్ష్యం చేస్తే దీని పర్యవసానము మీరు అనుభవించాల్సి పరిస్థితి ఉంటుందని చెప్పి వారు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు, వాల్మీకి బాయ్ చార రాష్ట్ర కన్వీనర్ బోయ రవి కుమార్, అసెంబ్లీ ఇంచర్జ్ ఏ.సి ప్రశాంత్, విద్యార్థి యువజన నాయకులు బి.ఈరేష్ మరియు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతాభివందనాలు



2020, 2021, 2022, 2023 సంవత్సరాలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా అకస్మాత్తుగా మరణించిన 13 మంది ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, మున్సిపల్ శాఖ మంత్రి గౌరవ నారాయణ గారికి, కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 10 బుధవారం శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.ప్రజాసేవలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన పారిశుధ్య సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం చూపిన ఈ దయ, సహానుభూతి, సేవాభావం వారికి ఒక కొత్త జీవితం, కొత్త ఆశ ని అందించింది.
ఈ 13 కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యుడిగా, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించే ఈ నిర్ణయం పట్ల హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ కదిరి కోట సాలెం , ప్రభుత్వానికి మరియు స్థానిక ప్రజల పట్ల ఎల్లప్పుడూ సేవాభావంతో ఉన్న మా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# స్తంభించిన పారిశుద్ధ్యపనులు.

**వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు కన్నెత్తి చూడని అధికారులు.**

**ఉత్తేజిత న్యూస్ న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 10.**



మండల కేంద్రంలోని సి.బెళగల్ గ్రామపంచాయతీ లోగల ఎస్సీ కాలనీ యందు పారిశుధ్య పనులు చేపట్టక మురికి కాలువల యందు ఎక్కడి వ్యర్థాలు అక్కడే మురికి నీరు చేరి నిల్వ ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు జరగడంలేదని తేటతెల్లమవుతుంది. దీంతో కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ ప్రజలు సంబంధిత అధికారులకు నాయకులకు గతంలో పలుమార్లు తమ గోడును వివరించినను సదరు ఘటన పై స్పందించలేదు.మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపించి అనేక విష జ్వరాల బారిన పడిన సందర్భాలు ఎన్నో.కానీ ఇంత జరుగుతున్నా అధికారులు గానీ, నాయకులు గాని కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.వెంటనే ఎస్సీ కాలనీలో పారిశుద్ధ పనులు చేపట్టి విష జ్వరాలు ,వ్యాధుల బారిన పడకుండా చూడాలని సంబంధిత అధికారులు,నాయకులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# టిడిపి సభ్యత్వాలు ఉంటే నిరూపించండి! మండల కన్వీనర్ చంద్రశేఖర్

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 10**



మండలంలోని కంబదహాల్ గ్రామంలోని కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి 150 కుటుంబాలు చేరాయని వివిధ పేపర్లలో ప్రచురితమైన కథనాలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించి, స్థానిక ఎన్టీఆర్ పార్కులో మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కంపదహాల్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ కార్యకర్త కూడా వైఎస్ఆర్సిపి పార్టీలో చేరలేదని, వైసిపి కార్యకర్తలను మరల వైఎస్ఆర్సిపి పార్టీలో చేర్చుకున్నారని, 150 కుటుంబాలలో ఒక్క కుటుంబం కూడా, తెలుగుదేశం పార్టీ కుటుంబం లేరని, మా గ్రామంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్, డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నాయకత్వంలో కార్యకర్తలు అందరూ ఉత్సాహంతో, అభివృద్ధికి సహకరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారన్నారు. అనంతరం సి.బెళగల్ ఎంపీటీసీ సభ్యులు ఈరన్న గౌడ్ మాట్లాడుతూ 150 కుటుంబాలు టిడిపి నుండి వైసిపి పార్టీలోకి చేరాయని, అంటున్నారే, మీ గ్రామానికి వస్తాము.150 కుటుంబాలను చూపించండని, సవాలు విసిరారు. మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ. రెండు రోజుల క్రితం కేడిసిసిబి చైర్మన్ డివిజన్ వర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో మారందొడ్డి గ్రామంలోని వైసిపి నాయకులు, వైసిపి పార్టీ నుండి 250 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినందుకు, జీర్ణించుకోలేకనే,కంబదహాల్ గ్రామంలో 150 కుటుంబాలు, తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి చేరారని అంటున్నారని,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ నాయకులకు దమ్ముంటే 150 కుటుంబాలకు టిడిపి సభ్యత్వాలుంటే, నిరూపించండని, కోడుమూరు నియోజకవర్గ వైసిపిసీపీ నాయకులకు సవాల్ విసిరారు. అనంతరం తెలుగు యువత అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ మాట్లాడుతూ, కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే, టిడిపి నుండి వైఎస్ఆర్సిపిలోకి భారీ చేరికలు అని వట్టి కథనాలను పత్రికలలో వేసుకుంటున్నారని,40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని సి.బెళగల్ మండలాన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలలకే సిసి రోడ్లు, మురుగు కాలువలను, నీటి సదుపాయాన్ని వివిధ వాటిని అభివృద్ధి చేశామని, చేతనైతే చేస్తున్న అభివృద్ధిని చూసి, తర్వాత విమర్శించండి. కేడీసీసీబీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మా వెంటే ఉన్నారని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మా అభివృద్ధికి ప్రజలు ఓటేస్తారని,వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఇది గుర్తుంచుకోవాలన్నారు. ఈ మీడియా సమావేశంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఎంపిటిసి ఈరన్న గౌడ్, పోలకల్ అమర్నాథ్, ధనుంజయ,గౌస్ తెలుగు యువత అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ, చికెన్ ఈరన్న, డిష్ వెంకటేష్,కంబదహాల్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ రెడ్డి,కురువ రాముడు, యాకోబు, నాగరాజు దస్తగిరి బోయ చిన్న ఆంజనేయులు ముక్కెర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో తీరనున్న ప్రజల రోడ్డు కష్టాలు

**రోడ్డు నిర్మాణానికి 1 కోటి 32 లక్షల నిధులు మంజూరు. ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచులు చౌడప్ప, రవి మోహన్.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నుండి క్రిష్ణగిరి మండలం బోయ బొంతిరాళ్ళ గ్రామానికి గల రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బొందిమడుగుల%-%బోయ బొంతిరాళ్ళ గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల పరిధిలోని గల నూతన రోడ్డు నిర్మాణానికి 1 కోటి 32 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణ పనులకు నిధులను మంజూరు చేసిన పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబుకు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ యండా చౌడప్ప,బోయ బొంతిరాళ్ల గ్రామ సర్పంచ్ రవి మోహన్ లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు గ్రామాల ప్రజల ప్రధాన రోడ్డు ఎమ్మెల్యే స్వయంగా చూసి ఇచ్చిన హామీ ప్రకారం నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమని వారు తెలియజేశారు. నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఇరు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు సర్పంచులు చౌడప్ప,రవి మోహన్ లు తెలియజేశారు.

# రైతులు భూసారాన్ని కాపాడుకోండి!

**ఏ.ఓ జి.మల్లేష్ కుమార్.**

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 10**



సి.బెళగల్ మండలంలోని సంగాల గ్రామ రైతు సేవా కేంద్ర లో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట అవశేషాల యాజమాన్యం నేల ఆరోగ్య పరిరక్షణ గురించి రైతులకు వివరించారు ముఖ్యంగా రైతులు భూసారాన్ని కాపాడుకోవాలి. అదేవిధంగా నాణ్యమైన అధికటి ఇవ్వబడులు సాధించాలి అంటే రైతులు అధిక నిగరాదాయాన్ని పొందడానికి సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అందులో భాగంగా రైతులకు పంట అవశేషాల యాజమాన్యం సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులు అధిక దిగుబడులను సాధిస్తారని తెలియజేశారు. పంట అవశేషాల యాజమాన్యం అంటే పంట కోసిన తర్వాత చెత్త మరియు చెదారం పంట మోళ్ళూ ఇవి అన్ని మొక్క భాగాలు మొదలైనవి.వాడుక భాషలో,వరి చెత్త, ప్రత్తి కట్టె, కంది కట్టె, జొన్న సజ్జ కట్టె, మొక్కజొన్న చొప్ప, మొదలగునవి అని తెలిపారు.ఈ పంట అవశేషాలు భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయానికి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు.అదే విధంగా అంతర పంటలు సాగు చేసుకోవాలన్నారు. పట్టా అవశేషాలను కాల్చడం ద్వారా వచ్చే అనర్థాలు, నేలలో కార్బన్ శాతం తగ్గిపోతుంది. అదే విధంగా కాల్చడం వల్ల దుమ్ము దుళి వల్ల కార్బన్డయాక్సైడ్ అధికమవుతుంది, కాల్చివేత వల్ల కార్బన్ డయాక్సైడ్ మరియు వెలువడి నైట్రైస్ ఆక్సైడ్ వల్ల భూమి వేడి ఎక్కడం జరుగుతుంది, అదేవిధంగా పంట అవశేషాల ఉపయోగాలు పశువులకు మేతగా మరియు బెడ్డింగ్ లకు ఉపయోగిస్తారు. కంపోస్ట్ ఎరువుల తయారీలో వాడుతారు. బయోగ్యాస్ , ఇథనాల్, పుట్టగొడుగుల పెంపకంలో ఉపయోగిస్తారు. అదేవిధంగా నేలలో తేమను పరిరక్షించే విధంగా మల్చింగ్ కు ఉపయోగిస్తారు. తర్వాత రబీ సీజన్లో సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,ఎఈఓ హిమబిందు,విఎఏ దేవ కుమార్,ఎంపిఈఓ ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.

# పండిచిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వానికి రైతులు పాడి కడతారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు డిసెంబర్ 10 బుధవారం భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలనీCPI -AIKS రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాకి ముఖ్య అతిథిగ లిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్రపి రామచంద్రయ్య గౌరవ అధ్యక్షుడు పి రామచంద్రయ్య పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధనకై రిలే నిరాహార దీక్షలు ప్రారంభం విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల జేఏసీ

**ఆదోని ఉత్తేజిత ప్రతినిధి**




జిల్లా సాధనకై విద్యార్థి యువజన ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి వైయస్సార్ సర్కిల్ నందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , సామాజికవేత మల్లెల గ్రూప్ అధినేత ఆల్ఫ్రెడ్ రాజుగారు, ఆదోని సాధన జేఏసీ నాయకులు సత్యనారాయణ రెడ్డి ,అశోక్ రెడ్డి , నూర్ అహ్మద్, రఘురామయ్య , దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు, ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు , ఉదయ్ , కో కన్వీనర్ కృష్ణ ,అఫ్రిది , రఘు, ఖాజా మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని కర్నూల్ లోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , పశ్చిమ ప్రాంతమైన పత్తికొండ ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాల లొ విద్యార్థులు మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తుందని వారు అన్నారు , మరియు ఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గలకు విద్య వైద్యం సాగు త్రాగునీరు పరిశ్రమలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించాలని ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు సాగునీరు తాగునీరు అందుబాటులోకి రావాలన్నా పరిశ్రమల ఏర్పాటు యువతకు ఉపాధి పరిపాలన వికేంద్రీకరణ కై అక్షరాస్యత కలగాలని ప్రజలకు విద్యా వైద్యం పరిపూర్ణంగా అందుబాటులోకి రావాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనివారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన చేసి నాయకులు విష్ణు నాగరాజు ప్రజా సంఘాల నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ప్రసాద్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ ఎంఎల్ నాయకులు సత్యన్నా ,బాలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య ఎమ్మార్పీఎస్ నవ్యాంధ్ర నాయకులు బతుకమ్మ చార్లెస్ బి ఎస్ ఎస్ బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాల మహానాడు నాయకులు నరసన్న, నరసప్ప సిపిఎంఎల్ నాయకులు అనిఫ్ జయన్న , మహిళా సంఘం నాయకురాలు వసుంధర దేవి, మానవ హక్కుల సంఘం దేవేంద్ర మూర్తి, అడ్వకేట్ నాయకులు తిమ్మప్ప , విరుపాక్షి , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# డిఈఎఫ్ సంస్థకు హెచ్పి గ్యాస్ కిట్టు వితరణ... దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం”

**- హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఓనర్ శ్రీ కె. రాఘవేంద్ర రెడ్డి.**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




. ఎమ్మిగనూరు డిసెంబర్ 10 బుధవారం పట్టణంలోని హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో రాష్ట్ర “దివ్యాంగుల సాధికారత ఫోరం” (డిఈఎఫ్) సంస్థకు హెచ్పి గ్యాస్ కిట్టును హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఓనర్ శ్రీ కె. రాఘవేంద్ర రెడ్డి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం అని కావున మా ఆఫీసు ద్వారా ఈ సంస్థకు గ్యాస్ కిట్టును వితరణ చేయడం మాకు ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ మా దివ్యాంగుల అవసరాలకు గుర్తించి సంస్థకుగ్యాస్ కిట్టును వితరణ చేసినందుకు డిఈఎఫ్ కార్యవర్గం ద్వారా ధన్యవాదాలు తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం ఇస్మాయిల్, రంజాన్, నర్సింహులు, రాజశేఖర్ గౌడ్, ఉసేని, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

# స్కిన్ కేర్‌తో.. కొరియన్ గ్లాసీ లుక్ సొంతం చేసుకోండి..!

కొరియన్ సినిమాలు, సిరీస్‌లు అంటే యువతలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇక కొరియన్ అమ్మాయిల అందానికి ఎట్రాక్ట్ అవ్వనివారుండరు. అమ్మాయిలందరికీ.. కొరియన్ భామల్లా గ్లాసీ స్కిన్ సీక్రెట్‌తో మెరిసిపోవాలని కోరుకుంటారు. కొరియన్స్‌లా మృదువైన, స్పాట్‌లెస్ బ్యూటీ పొందడానికి స్కిన్‌కేర్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అందాన్ని సంరక్షించుకోవడానికి.. కొరియన్స్ ఎలాంటి స్కిన్‌కేర్ పాటిస్తారో ఈ స్టోరీలో చూద్దాం.?



బియ్యం కడిగిన నీళ్లు.. మనం ముఖం శుభ్రం చేసుకోవడానికి ఫేస్‌వాష్‌లు, రకరకాల సబ్బులు వాడుతుంటాం. కాని కొరియన్ అమ్మాయిలు మాత్రం రైస్ వాటర్‌ను ఫేస్ వాష్‌గా వాడుతుంటారు. రైస్‌వాటర్ చర్మాన్ని ఎక్కువకాలం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది న్యాచురల్ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీరు రైస్ వాటర్ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు నీటిలో ఒక చెంచా బియ్యం వేసి అరగంట నాననివ్వాలి. ఆ తర్వాత నీటిని వడకట్టి ముఖం శుభ్రం చేసుకోండి. ఈ నీటిని ఫేస్‌వాష్‌గా ఉపయోగిస్తే.. ముఖం తేమగా, హైడ్రేట్‌గా ఉంటుంది.



గ్రీన్‌టీ.. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడమే కాకుండా చర్మాన్ని డిటాక్సిఫై చేస్తుంది. గ్లాస్ నీటిలో రెండు టీ స్పూన్ల గ్రీన్ టీ పొడి వేసి మరిగించి చల్లారనివ్వాలి. దీన్ని ఫ్రిడ్జ్ ఐస్ క్యూబ్ ట్రేలో పోసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఈ ఐస్ క్యూబ్స్‌తో చర్మంపై బాగా మసాజ్ చేస్తే రంధ్రాలు తెరుచుకుని అందులోని మలినాలు విడుదలవుతాయి. ఇది కళ్లు, ముఖం వాపులు తగ్గి చర్మం కాంతివంతంగా, మెరిసిపోతుంది.?



తేనె, నిమ్మరసం మాస్క్.. నిమ్మరసం, తేనె మాస్క్.. చర్మంపై పేరుకున్న మలినాలను, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. తేనె చర్మానికి తేమనందిస్తుంది. నిమ్మరసం టాన్ తొలగించి, స్కిన్ టోన్ లైట్ చేస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మృదువుగా మర్దన చేయండి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ అప్లై చేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.



గ్లోయింగ్ స్కిన్.. కొరియన్ మహిళలు తమ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుకోవడానికి పెరుగును ఎక్కువగా ఉపయోగిస్తారు. చర్మ సంరక్షణలో పెరుగు చాలా ముఖ్యమైన భాగం. పావు టేబుల్ స్పూన్ కస్తూరి పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు కలపండి. తర్వాత మృదువుగా మసాజ్ చేసి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది పొడి చర్మం ఉన్నవారి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని హైడ్రేట్‌గా, తేమగా ఉంచుతుంది.



బంగాళదుంప.. స్కిన్ కేర్, ఫేస్ కేర్ అని చెప్పినప్పుడు మన దృష్టి అంతా ముఖంపైనే ఉంటుంది తప్ప కళ్ల గురించి పెద్దగా ఆలోచించం. బంగాళదుంపను తొక్క తీసి.. సన్న ముక్కలుగా కట్ చేయండి. వీటిని కళ్లపై ఉంచి రెస్ట్ తీసుకోండి. ఇలా చేస్తే.. కళ్లు రిలాక్స్ అవుతాయి, డార్క్‌సర్కిల్స్ దూరం అవుతాయి.

నైట్ మాస్క్.. కొరియన్లు.. రాత్రిపూట నిద్రపోయే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకుని.. ఆలోవెరా జెల్‌ను అప్లై చేసుకుంటారు. ఆ మరిసటి రోజు చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటారు. ఈ స్కిన్‌కేర్ చర్మ గాయాలు, నల్ల మచ్చలు, దురదలు, చర్మం సమస్యలను నయం అవుతాయి. కలబంద చర్మానికి పోషణ అందిస్తుంది.

షీట్‌మాస్క్.. కొరియన్ మహిళల చర్మ సంరక్షణలో షీట్ మాస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ షీట్ మాస్క్‌లు చర్మం పొడిబారకుండా చేస్తాయి, చర్మాన్ని ఎల్లవేళలా హైడ్రేట్‌గా ఉంచుతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ షీట్ మాస్క్‌లు చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మానికి తేమనందించి, మృదువుగా మారుస్తాయి.

ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారు చేసేయండి..!గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.





## ఈ పాలు రోజూ తాగితే..

ఈ పాలు రోజూ తాగితే.. బరువు తగ్గడమే కాదు ఎముకలు బలంగా ఉంటాయ్..! ఈ మధ్యకాలంలో మొక్కల ఆధారిత ఆహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, జంతు ప్రేమికులు.. ఆవు, గేదె పాలు, గుడ్లు వంటి జంతు ఉత్పత్తులకు దూరంగా ఉంటున్నారు. ఆవు, గేదె పాలకు బదులుగా.. సోయా పాలు, బాదం మిల్క్, కొబ్బరి పాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువమంది బాదం పాలను ఇష్టపడుతుంటారు. బాదం పోషకాల స్టోర్ హౌస్. దీనిలో కేరలరీలు తక్కువగా ఉంటాయి, లాక్టోస్ ఫ్రీ. బాదం పాలు రోజూ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.





కాల్షియం రిచ్.. బాదం పాలలో కాల్షియం మెండుగా ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 37% వరకు అందిస్తుంది. ఇది సాధారణ పాల కంటే కూడా ఎక్కువ. బాదంలో విటమిన్ డి కూడా సమృద్ధిగా ఉంటుంది. విటమిన డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. విటమిన్ డి, కాల్షియం ఎమకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.





మెగ్నీయం మెండుగా.. బాదం పాలలో మెగ్నీషియం కూడా అధికంగా ఉంటుంది. . మెగ్నీషియం కండరాల పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణ, హైపర్‌టెన్షన్ కంట్రోల్ చేయడానికి, ఎముక, ప్రొటీన్, ఏర్పడటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదం పాలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనిలో ఆరోగ్యకరమైన, అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బాదం పాలు కాఫీ మరియు టీలకు కూడా గొప్ప ప్రత్యామ్నాయం. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. బాదం పాలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అంతగా పెంచదు. ఈ పాలలో కార్బోహైడ్రేట్లు ఉండవు, ఇది రక్తంలో చక్కెర, ఎనర్జీ స్పైక్‌లకు తగ్గిస్తుంది. బాదంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్, పీసీఓఎస్‌తో బాధపడేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు అంటున్నారు.యాంటీఆక్సిడెంట్ రిచ్.. బాదం పాలలో విటమిన్ ఇ మెండుగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది.

## పరగడపున వెల్లుల్లి తింటే



బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి. అందులో ఒకటి వెల్లుల్లి తినడం. బరువు తగ్గడమనేది చాలా ముఖ్యం. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడం కూడా కష్టమైన పని. ఎంతో కష్టపడితేనే బెల్లీని తగ్గించుకోవచ్చు. ప్రతి ఒక్కరికి బరువు తగ్గించే జర్నీలో ఫుడ్, వర్కౌట్ కీ రోల్ పోషిస్తాయి. 70 శాతం ఆహారంతో, 30 శాతం వర్కౌట్‌ని బరువు తగ్గించుకోవచ్చు. అలాంటి బరువు తగ్గించే పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి.వెల్లుల్లితో బెనిఫిట్స్.. వెల్లుల్లి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో సజావుగా రక్త సరఫరా చేస్తుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. రక్తనాళాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే అధిక బరువు తగ్గుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోతే.. ఈ టిప్ ఫాలో అవ్వండి. దీని కోసం పరగడపున వెల్లుల్లి తీసుకోవాలి. దీని వల్ల బాడీ ఫ్యాట్ తగ్గుతుంది. మీ శక్తి స్థాయిని పెంచి అదనపు కేలరీలని తగ్గిస్తుంది.

జీవక్రియ.. వెల్లుల్లిలోని పోషకాలు జీవక్రియని పెంచుతాయి. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. వెల్లుల్లిని ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అతిగా తినకుండా చూస్తుంది. ఈ రెండు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలా వెల్లుల్లి తినడం వల్ల అతిగా తినే అలవాటు కూడా దూరమవుతుంది.



## వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్..

వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మంది స్పైసీ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. కానీ, నిజానికి ఇది మంచిదేనా పూర్తి వివరాలు తెలుసుకోండి. వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తింటున్నారా.. ఈ సమస్యలు తప్పవు..

స్పైసీ ఫుడ్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని చెబుతారు. మన ఇండియా ఫుడ్‌లో ఉప్పు, పులుపు, కారం ఉండాలనుకుంటాం. ముఖ్యంగా ఘాటైన మసాలా దినుసుల సువాసన వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. నాలుకని ఆహ్లాదపరుస్తుంది. ఇండియాలో చాలా మంది మసాలా, కారాన్ని ఎక్కువగా తింటారు. ఇవి ఆరోగ్యానికి అంతమంచిది కాదు. దీని వల్ల నష్టాలు ఏంటో తెలుసుకోండి.









గుండెకి.. గుండె సమస్యలు ఇటీవల కాలంలో చాలా ఎక్కువయ్యాయి. గుండె సమస్యల్ని తగ్గించడానికి మన లైఫ్‌స్టైల్ కీ రోల్ పోషిస్తుంది. హైబీపి, హై కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. ఇలాంటి కారణాలు ప్రమాదకరమైన గుండెపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పగా ఉండే ఆహారాలు రక్తపోటుపై ఎఫెక్టివ్ ప్రభావాలను చూపుతాయని అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, మరిన్ని అధ్యయనాలు అవసరం. అలాగే స్పైసీ ఫుడ్స్ కొలెస్ట్రాల్‌కి మంచివని చెబుతారు.

జీవక్రియ.. మీరు తీసుకునే ఆహారాలు జీవక్రియని ఎఫెక్ట్ చేస్తాయి. మీరు తీసుకునే ఫుడ్స్, డ్రింక్స్ శక్తిగా మారుతుంది. మీ మెటబాలిజం ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ శక్తి ఉంటుంది. మసాలా ఫుడ్స్ జీవక్రియని పెంచుతాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, ఇది రోజంతా కేలరీలను తినడాన్ని తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యం.. అయితే, ఉప్పు, స్పైసీ ఫుడ్స్ గట్ హెల్త్‌కి మంచివని చెబుతారు. నిజానికీ, కాలేయంలో చాలా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఉంటాయి. సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని, జీర్ణక్రియని బ్యాలెన్స్ చేయొచ్చు. స్పైసీ ఫుడ్స్ గట్‌లోని చెడు బ్యాక్టీరియా తగ్గించి మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి. నొప్పి నివారిణి.. అవును, స్పైసీ ఫుడ్స్ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. అధ్యయనాల ప్రకారం, స్పైసీ ఫుడ్స్ ఆస్టియో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్నవారిలో నొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం ఇష్టమే అయినప్పటికీ, దీని వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి ఉన్న వారు స్పైసీ ఫుడ్స్ తింటే సమస్యలొస్తాయి. దీని వల్ల గుండెల్లో మంట, అతిసారం, వికారం, కడుపునొప్పి సహా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్

విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన



అమరావతి: మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై ద ృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు



అమరావతి: శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీక ృష? వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

# సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన

హైదరాబాద్: నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మ ృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దురెటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

ఓటమి భయంతో ఘాతుకం సంగారెడ్డి జిల్లాలో ఘటన

హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మ ృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్త్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ: సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర?యం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం

# గుదిబండగా మారిన వీసాల జారీ



ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం..

మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.


# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..

న్యూఢిల్లీ: వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# తెలంగాణలో చలి పంజా..

గణనీయంగా పెరిగిన చలి తీవ్రత

సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



హైదరాబాద్: తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉషో?గ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.



న్యూఢిల్లీ: రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి.

# క్రెడిట్ స్కోరు ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటున్నారా?




క్రెడిట్ కార్డుల్ని వాడే వారి సంఖ్య ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈ క్రెడిట్ కార్డు వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇదే మీ వడ్డీ రేట్లను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అందుకే మీ క్రెడిట్ స్కోరు ఎంత ఉందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటుండాలి. ఇప్పుడు పాన్ కార్డుతో క్రెడిట్ స్కోరు ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.

ప్రస్తుత రోజుల్లో డెబిట్ కార్డు కంటే క్రెడిట్ కార్డు వాడకం ఎక్కువైంది. అయితే క్రెడిట్ కార్డు వాడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనిపైనే మీ క్రెడిట్ హిస్టరీ ఆధారపడి ఉంటుంది. లిమిట్‌లో ఎక్కువ వాడినా, టైంకు బిల్ పే చేయకపోయినా క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపుతుంది. దీనిని బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే వడ్డీ తక్కువగా పడుతుందని చెప్పొచ్చు. క్రెడిట్ స్కోరు అనేది.. మన ఆర్థిక స్థితిగతుల్ని, రుణాలు తీర్చగలిగే సామర్థ్యాన్ని తెలిపే ఒక కొలమానం అని చెప్పొచ్చు. అందుకే క్రెడిట్ స్కోరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం ఉత్తమం. దీని ద్వారానే మనం క్రెడిట్ స్కోరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతాం. పాన్ కార్డు ద్వారా కూడా సిబిల్ స్కోరు చెక్ చేసుకోవచ్చు.

తొలుత మీ పాన్ కార్డు దగ్గర ఉంచుకోవాలి. దీంట్లో ఉన్న ప్రకారం మీ పేరు, పుట్టిన తేదీ, పాన్ కార్డు నంబర్లను క్రెడిట్ స్కోరు తెలిపే వెబ్‌సైట్లలో నమోదు చేయాల్సి వస్తుంది.

దేశంలో సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్వీఫాక్స్ వంటి చాలా క్రెడిట్ బ్యూరో సంస్థలు ఉన్నాయి. ఇవి క్రెడిట్ రిపోర్టుల్ని అందిస్తుంటాయి. వీటిల్లో దేన్నయినా మీరు ఎంచుకొని చెక్ చేసుకోవచ్చు. అయితే ఒకటి కంటే ఎక్కువ వెబ్‌సైట్లలో చెక్ చేసుకుంటే ఒక క్లారిటీ వస్తుంది.

# వివాహ బంధంలోకి అడుగుపెట్టారా?



మీకు ఇటీవలే వివాహం జరిగిందా? భవిష్యత్? కోసం ఇప్పటి నుంచే ఆలోచించండి. కొత్త జంట కచ్చితంగా మంచి ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. మరి కొత్తగా పెళ్లైన వారు తమ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆర్థిక పాఠాలు నేర్చుకోవాలో ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బ్యాచిలర్ జీవితానికి స్వస్తి పలుకుతూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారా? నిన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లున్నవారు, పెళ్లి తరువాత మనం అనే కొత్త బంధంతో ముందుగు వెళ్లాలి. తమ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాల్లో ఇద్దరూ భాగస్వాములు కావాలి. భార్యాభర్తలు ఇద్దరూ ఒక మంచి అవగాహనతో ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. అప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుంది. భవిష్యత్ కోసం ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి.

వాస్తవానికి పెళ్లయిన వెంటనే డబ్బు గురించి మాట్లాడటం కాస్త ఇబ్బందిగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ, డబ్బుల విషయంలో ఎలాంటి మొహమాటానికి తావులేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య ఆరోగ్యకరమైన ఆర్థిక చర్చ.. వారి బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందంటున్నారు. అందుకే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన కొత్త జంట.. ఆర్థిక విషయాలపై తమ జీవిత భాగస్వామి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు, పెట్టుబడులు, జీవిత లక్ష్యాల విషయంలో వ్యక్తుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండడం సహజం. కాబట్టి కొత్తగా పెళ్లైనవారు తమ అభిప్రాయాలను సమన్వయం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఎలాంటి ఆర్థిక ప్రణాళిక వేసుకుంటే.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఒక జంటగా ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం తొలి రోజుల్లో కాస్త ఇబ్బందే. వ్యక్తిగత, ఆర్థిక లక్ష్యాలు భిన్నంగా ఉండవచ్చు. అందుకే భాగస్వామితో మీ లక్ష్యాల గురించి స్పష్టంగా చెప్పాలి. అలాగే మీ భాగస్వామి అభిప్రాయాలు సైతం అడిగి తెలుసుకోవాలి. అందులో ఇద్దరికి మధ్య ఉమ్మడిగా ఉన్న వాటిని ఒక చోట రాసి పెట్టుకోవాలి. ముఖ్యంగా సొంత ఇల్లు కొనడం, విహార యాత్రలకు వెళ్లడం, పదవీ విరమణ కోసం పొదుపు, తొందరగా పదవీ విరమణ లాంటి లక్ష్యాల గురించి చర్చించుకుని, ఒక పటిష్టమైన ప్రణాళిక వేసుకోవాలి.

కొత్త జీవితం ప్రారంభమైన వెంటనే ఆదాయం, అప్పులు, ఖర్చులు, వ్యక్తిగత అలవాట్లు తదితర ఆర్థిక అంశాలపై చర్చించేందుకు చాలా మంది సంకోచిస్తారు. కానీ ఆర్థిక విషయాలను నిజాయితీగా చర్చించుకోవాలి. నిజాయతీగా ఉండటం వల్ల దంపతుల మధ్య పరస్పర విశ్వాసం పెరుగుతుంది. అలాగే మీరు ఆర్థికంగా ఎక్కడున్నారో తెలుసుకోవడం సాధ్యమవుతుంది. సురక్షితమైన భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు వీలు కలుగుతుంది. ఖర్చు చేసే విషయంలో వ్యక్తుల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఒకరు సేవింగ్స్ చేస్తే.. మరొకరు దుబారా ఖర్చులు చేస్తుంటారు. అలాగే ఒకరికి పెట్టుబడులపై అవగాహన ఉంటే.. మరొకరికి పొదుపు చేయడంపై దృష్టి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో దంపతులు తమ మధ్య సమన్వయం సాధించడం చాలా అవసరం. వాస్తవానికి ఒక వ్యక్తి బలం, మరో వ్యక్తి బలహీనతను దూరం చేయగలగాలి. అప్పుడే ఆర్థిక విషయాలపై మెరుగైన నియంత్రణ సాధించేందుకు వీలవుతుంది. ఫలితంగా భవిష్యత్ ఆర్థికంగా బాగుంటుంది.

# దుమ్మురేపుతున్న స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దుమ్మురేపుతున్నాయి. గత రెండు సెషన్లలో నష్టపోయిన సూచీలు ఇవాళ మళ్లీ రికార్డు స్థాయి లాభాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ ఒక దశలో ఇవాళ ఏకంగా 1000 పాయింట్లకుపైగా పెరిగింది. అయితే ఇదే క్రమంలో ఒక స్టాక్ గత మూడేళ్ల కాలంలో అదిరిపోయే రిటర్న్స్ అందించింది. ఏకంగా 400 శాతానికిపైగా పెరగడం విశేషం. ఆ స్టాక్ గురించి తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయి లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇటీవల డిసెంబర్ ఆరంభంలో దూసుకెళ్లిన సూచీలు గత రెండు ట్రేడింగ్ సెషన్లలో నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ ఇవాళ భారీగా పెరిగాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి సూచీ సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా పెరిగి 70 వేల 600 మార్కు సమీపంలో ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి సూచీ నిఫ్టీ 270 పాయింట్ల లాభంతో 21 వేల 200 మార్కు వద్ద ఉండటం విశేషం. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు పుంజుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ దూసుకెళ్తున్నాయి. అయితే మార్కెట్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ పరుగులు పెడుతోంది. నమ్ముకున్న



ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. గత 3 సంవత్సరాల వ్యవధిలోనే ఏకంగా 400 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఇదే కెవాల్ కిరణ్ క్లాతింగ్ లిమిటెడ్ స్టాక్. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ షార్ట్ టర్మ్‌లోనే మతిపోగొట్టే ప్రాఫిట్స్ అందించింది. దీంట్లో డబ్బులు పెట్టిన ఇన్వెస్టర్ మంచి లాభాలు అందుకున్నాడని చెప్పొచ్చు. గత మూడేళ్లుగా స్థిరంగా లాభాలు అందిస్తోంది. సరిగ్గా 3 సంవత్సరాల కిందట ఈ స్టాక్ ధర రూ. 153.30 వద్ద ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ. 790 లెవెల్స్‌కు చేరింది. అంటే ఏకంగా 417 శాతం వరకు పెరిగింది. ఈ లెక్కన మూడు సంవత్సరాల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద రూ. 5.16 లక్షలకు చేరింది. ఈ స్టాక్ ఆల్ టైం హై చూస్తే గనుక ఏకంగా 4068 శాతం పెరగడం విశేషం. అప్పుడు రూ. 19 షేరు నుంచి రూ. 790కి చేరింది. కెవాల్ కిరణ్ కంపెనీ విషయానికి వస్తే ఇది మెన్స్‌వియర్‌పై ఎక్కువ దృష్టి సారించింది. కిల్లర్, ఇంటిగ్రిటీ, లామన్ వంటి బ్రాండ్స్ దీనివే. ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ మంచి ప్రదర్శన కనబరిచింది. రెవెన్యూ ఏకంగా 16 శాతం పుంజుకుంది. కంపెనీ నికర లాభం రూ. 50 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఇదే త్రైమాసికంలో ఇది రూ. 39 కోట్లుగా ఉండేది. ఇక ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఈ స్టాక్‌కు బై రేటింగ్ ఇచ్చింది. రానున్న రోజుల్లో రూ. 850 లెవెల్స్‌కు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. మార్కెట్ విలువ రూ. 4.71 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 827.45 కాగా.. కనిష్ట విలువ రూ. 364.15గా ఉంది.

# లాభాలే కాదు ఈ నష్టాలూ ఉంటాయి..

మీ క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేయాలనుకుంటున్నారా? అయితే కొన్ని విషయాలు ముందే తెలుసుకోండి. యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేయడం ద్వారా లాభాలతో పాటు కొన్ని ప్రతికూల అంశాలూ ఉన్నాయి. కొన్నిసార్లు ఇబ్బందులు పడాల్సి రావొచ్చు. ఆ వివరాలేంటో ఓసారి పరిశీలిద్దాం.

డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించటంలో భాగంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)తో క్రెడిట్ కార్డులను సైతం లింక్ చేసుకునేందుకు అనుమతించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రూపే క్రెడిట్ కార్డులు వాడుతున్నవారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే చాలా బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డుల వినియోగదారులకు యూపీఐతో లింక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశాయి. అయితే, ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేసుకోవడం ద్వారా ప్రయోజనాలే కాదు.. కొన్ని ప్రతికూలతలూ ఉన్నాయి. అవేంటో కచ్చితంగా తెలుసుకోవాలి.

లాభాలు.. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటేనే యూపీఐ చెల్లింపులు చేయొచ్చు. ఆర్‌బీఐ నిర్ణయంతో రూపే క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేసి క్రెడిట్ లిమిట్ వరకు పేమెంట్లు చేయొచ్చు. తిరిగి చెల్లించేందుకు కొంత సమయం ఉంటుంది. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. డెబిట్ కార్డు ద్వారా జరిపే యూపీఐ పేమెంట్లకు ఎలాంటి రివార్డులు ఉండవు. అదే క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లూ పొందొచ్చు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. పాయింట్ ఆఫ్ సేల్ (%ూూూ%) కార్డు స్వైప్ మెషిన్లు లేని




చిన్న దుకాణాల్లోనూ యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డులను వినియోగించుకోచ్చు. యూపీఐ ద్వారా జరిపే చిన్న చిన్న పేమెంట్లు కూడా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో దర్శనమిస్తాయి. అదే క్రెడిట్ కార్డు ద్వారా చేస్తే.. బ్యాంక్ స్టేట్‌మెంట్ క్లియర్‌గా ఉంటుంది. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో మాత్రమే నమోదవుతాయి. ప్రతికూలతలు.. మాస్టర్, వీసా వంటి నెట్‌వర్క్‌లపై పనిచేసే క్రెడిట్ కార్డులను యూపీఐతో లింక్ చేసుకునే అవకాశం లేదు. కేవలం రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధిస్తారు. వ్యాపారులపై దీని వల్ల అదనపు భారం పడుతుంది. అంటే యూపీఐతో జత చేసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఈ తరహా పేమెంట్లను వారు స్వీకరించటాని కి నిరాకరించవచ్చు. వ్యక్తిగత యూపీఐ ఐడీని ఉపయోగించే చిన్న వ్యాపారాలకు క్రెడిట్ కార్డ్‌లతో యూపీఐ లావాదేవీల పేమెంట్లు సాధ్యం కాదు. బ్యాంక్ ఖాతాలో నగదు లేకపోయినా క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు.

# అయ్యప్ప భక్తులకు మరో శుభవార్త..

కేరళలోని పత్తనంథిట్టా జిల్లా పెరియార్ అభయారణ్యంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిని దర్శించుకోడానికి దేశం నలుమూలల నుంచే కాదు ప్రపంచవ్యాప్తంగా భక్తులు తరలివస్తారు. ఈ ఆలయంలో నవంబరు మూడో వారం నుంచి జనవరి మూడో వారం వరకూ జరిగే మండల-మకరు విళక్కు సీజన్‌లో స్వామి దర్శనం కోసం ఇరుముడితో పెద్ద సంఖ్యలో అయ్యప్పలు వస్తారు. ఈ సీజన్‌లోనే పూర్తిగా రెండు నెలల పాటు తెరిచి ఉంచే ఆలయం.. పూజలు ముగిసిన తర్వాత మూసివేస్తారు. శబరిమలకు వెళ్లే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోన్న విషయం తెలిసిందే. తాజాగా,మరో రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం వందే భారత్ రైలును నడపాలని దక్షిణ రైల్వే నిర్ణయించింది. చెన్నై-కొట్టాయం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు ప్రకటించింది. ప్రత్యేక రైలును వారంలో రెండు రోజులు పాటు నడపనున్నట్టు తెలిపింది.

వందేభారత్ రైలు (06151 నెంబరు) డిసెంబరు 15, 17,22, 24 తేదీల్లో చెన్నై నుంచి, డిసెంబరు 16,18,23,25 కొట్టాయం నుంచి బయలుదేరుతుంది. డిసెంబర్ 15, 17, 22, 24 తేదీల్లో చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ రైల్వే స్టేషన్ నుంచి నుంచి తెల్లవారు జామున 4.15గంటలకు బయల్దేరి అదే రోజు సాయంత్రం 4.15 గంటలకు కొట్టాయం చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఇదే వందేభారత్ శబరి రైలు డిసెంబర్ 16, 18, 23, 25 తేదీల్లో కొట్టాయం నుంచి ఉదయం 4.40 గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 5.15 గంటలకు చెన్నై చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. కాట్పడి, సేలం, పాలక్కడ్, అలువా స్టేషన్లలో ఈ రైలుకు స్టాపులు ఉంటాయని తెలిపారు. మరోవైపు, తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ డిసెంబర్- జనవరి మాసాల్లో శబరిమలకు మొత్తంగా 51 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు రైల్వే శాఖ సోమవారం వెల్లడించింది. వీటితో కలిపి



మొత్తం శబరిమలకు 100 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాకినాడ, సికింద్రాబాద్, కాచిగూడ, విజయవాడ స్టేషన్ల నుంచి బయలుదేరు తాయి. డిసెంబరు రెండో వారం నుంచి జనవరి 20 వరకూ శబరిమలకు విపరీతమైన రద్దీ ఉంటుంది. దీంతో శబరి యాత్రికుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడు పుతుంది. గతంతో పోల్చితే ఈ ఏడాది రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో పెద్ద సంఖ్యలో రైళ్లను ప్రకటించింది.

# సెక్రెటరీతో టెక్ సంస్థ సీఈఓ ఒప్పందం..

ఓ టెక్ సంస్థ సీఈఓ తన వద్ద సెక్రెటరీగా పనిచేసిన మహిళను బానిస మాదిరిగా ఉండాలని అందుకోసం ఏకంగా ఓ ఒప్పందం చేసుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం ఆమె నడుచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదు. అంతేకాదు, అతడికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు సుఖాన్ని అందించాలి. విస్తుగొలిపే ఈ ఒప్పందంతో మహిళను బానిసగా చేసుకున్న అతడి వికృత ప్రవర్తన గురించి ఆలస్యంగా బయటపడింది. బాధితురాలు ఫిర్యాదుతో ఆ సీఈఓ బాగోతం వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన ఓ టెక్ కంపెనీ సహ-వ్యవస్థాపకుడు తన మాజీ సెక్రెటరీని సెక్స్ బానిసగా చేసి.. చిత్రహింసలకు గురిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శాన్-ఫ్రాన్సిస్కో సంస్థ ట్రేడ్‌షిఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు క్రిస్టియన్ లాంగ్.. తన వద్ద పనిచేసిన మహిళా ఉద్యోగిని సెక్స్ బానిసగా చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజే 'బానిస ఒప్పందం'పై బలవంతంగా సంతకం చేయించారని బాధితురాలు వ్యాజ్యం దాఖలు చేసింది. జేన్ డో అనే ఆమె.. లాంగ్ తనపై సంవత్సరాలపాటు అత్యాచారానికి పాల్పడి.. అత్యంత క్రూరంగా వ్యవహరించాడని ఆరోపించింది. ఈ వ్యాజ్యంలో ఆ కంపెనీపై కూడా ఆరోపణలు చేసింది. భౌతికంగా హింసించడం, మూత్ర విసర్జన చేయడం, పలు



వస్తువులను ప్రయివేట్ భాగాల్లోకి చొప్పించడం సహా అత్యంత క్రూరమైన చర్యలకు లాంగ్ పాల్పడినట్టు పేర్కొంది. అటు, లాంగ్ దుష్ప్రవర్తన కారణంగా ఈ ఏడాది ప్రారంభంలో ఎగ్జిక్యూటివ్‌ని సీఈఓగా తొలగించిన తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అతడిపై తీవ్రమైన లైంగిక ఆరోపణల గురించి ఫిర్యాదులు రావడంతో యాజమాన్యం ఉద్వాసన పలికింది. బాధితురాలు ఈ బానిస ఒప్పందం గురించి హెచ్‌ఆర్‌కు ఫిర్యాదు చేయగా.. 2020లో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. దావాతో సమర్పించిన ఒప్పంద పత్రం ప్రకారం.. 'తన యజమానికి సెక్స్ అవసరమైనప్పుడు అతని కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.. కాలర్ ధరించనప్పుడు కూడా అతడితో సెక్స్‌కు నిరాకరించకూడదు.. ఆమె తన యజమానిని మొదటిసారిగా ప్రైవేట్‌గా చూసినప్పుడల్లా మోకాళ్లపై నిలబడి అతని కోసం ఏదైనా చేయగలదా అని అడగాలి.. ఒప్పందం ప్రకారం యజమాని విధించిన శిక్షను బానిస స్వీకరించాలి. అతడి పట్ల కోపం, నిరుత్సాహం లేదా విసుగు ప్రదర్శించకూడదు.. సరైన వస్త్రధారణతో పాటు బరువు కూడా 130-155 పౌండ్ల మధ్య ఉండాలి.. తన పురోగతిని వివరించే నివేదికను వారానికి ఒకసారి లాంగ్‌కి అందించాలి.. అన్ని విధాలుగా యజమానికి పూర్తిగా లొంగిపోవడానికి అంగీకరించాలి.. శిక్షకు గురికాకుండా యజమాని ఆదేశాన్ని పాటించడానికి ఎటువంటి పరిమితులు లేవు.. ఒప్పందంలోకి ప్రవేశించిన తర్వాత అందులోని మార్గదర్శకాలకు అనుగుణంగా శరీరంపై సర్వాధికారాలు యజమానికి చెందుతాయి..' అని షరతుల్లో పేర్కొన్నారు. బాధితురాలు మాట్లాడుతూ.. తాను ఉద్యోగాన్ని ప్రేమిస్తున్నందున ట్రేడ్‌షిఫ్ట్‌లో వచ్చిన అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఒప్పందంపై సంతకం చేసినట్టు చెప్పారు. ఈ ఆరోపణలను మాత్రం లాంగ్ ఖండించడం గమనార్హం. ఏకాభిప్రాయంతో తమ మధ్య లైంగిక సంబంధం కొనసాగిందని అన్నారు. అటు, టెక్ సంస్థ మాత్రం ఈ ఆరోపణలపై స్పందించడానికి నిరాకరించింది.

# 17 వాహనాలు ఢీ.. 16 మంది మృతి

హైవేపై చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ ట్రక్కు బీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా.. వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు వెనెజులాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 16 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలు జనం గాయపడినట్లు తెలుస్తోంది. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఒక్క ట్రక్కు కారణంగా 17 వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి.వెనెజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై బుధవారం ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళ్తూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలు కార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే.. వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు. అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతి చెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గొప్పలు చెప్పుకున్న కెనడా ప్రధాని



ఖలీస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ.. వారి ఆగడాలను అరికట్టడంలో పూర్తిగా కెనడా విఫలమైంది. కెనడా వేదికగా వేర్పాటువాద మూకలు రెచ్చిపోతున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని భారత్ ఎన్నిసార్లు చెప్పినా ఆ దేశ ప్రధాని మాత్రం చెవికి ఎక్కించుకోవడం లేదు. సరికదా తిరిగి భారత్‌పైనే నిందలు వేస్తున్నారు. గత జూన్‌లో ఖలీస్థాన్ ఉగ్రవాది ఒకరు హత్యకు గురైతే.. ఇందులో భారత్ ఏజెంట్ల హస్తం ఉందని ఏకంగా కెనడా పార్లమెంట్ వేదికగా ప్రకటన చేశారు.


ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి కెనడా ప్రధాని భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. తమ బహిరంగ ప్రకటనలతో భారత్ భవిష్యత్తు కార్యాచరణ విషయంలో వెనుకడుగు వేసిందని బీరాలు పోయారు. భారత్‌పై చేసిన ఆరోపణలను సమర్థించుకొనే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హౌస్ ఆఫ్ కామన్స్‌లో తాను చేసిన ప్రకటన భారత్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారి కెనడాను సురక్షిత ప్రదేశంగా మార్చేందుకు దోహదపడిందని చంకలు గుద్దుకున్నారు.

కెనడాకు చెందిన సీటీవీ న్యూస్‌కు సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్య కేసులో భారత్‌కున్న సంబంధాలు మీడియాకు లీకయ్యే అవకాశం ఉండటంతో ముందుగా తానే సెప్టెంబర్ 18న బహిర్గతం చేశానని కెనడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఈ పరిణామాలపై ప్రభుత్వానికి పూర్తి పట్టుందని కెనడా పౌరులకు తెలియజేయడానికి ఈ చర్య ఉపయోగపడిందని అన్నారు.

'కెనడాలో చాలా మంది అభద్రతాభావంతో ఉన్నారు.. ముఖ్యంగా నిజ్జర్ హత్య తర్వాత బ్రిటిష్ కొలంబియాలో సిక్కుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీని వెనుక భారత ప్రభుత్వ హస్తం ఉందని మాకు తెలుసు లేదా నమ్మడానికి మాకు విశ్వసనీయమైన కారణాలు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో ప్రజల రక్షణకు అవసరమైన అన్ని దౌత్య, భద్రతా చర్యలు చేపట్టడంతోపాటు ఇలాంటి ఇంకో ఘటన చోటుచేసుకోకుండా మరోస్థాయి నిరోధకం ఉండాలని భావించాం.. ఈ క్రమంలో వారు (భారత్) ఇలాంటి మరో చర్య తీసుకోకుండా అడ్డుకోవాలనుకున్నాం' అని ట్రూడో వివరించారు. వాస్తవానికి ఇప్పటికే ట్రూడో ఆరోపణలను భారత్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

కాగా, ఈ ఏడాది జూన్ 18న ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వారా వద్ద గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో పార్లమెంట్ వేదికగా చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య యుద్ధం తారాస్థాయికి చేరింది. ట్రూడో ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్.. ఈ ఆరోపణలను నిరూపించే ఆధారాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది. తాజా ఇంటర్వ్యూలోనూ తన బహిరంగ ఆరోపణల తర్వాత భారత ప్రభుత్వం తమపై తప్పుడు సమాచారంతో దాడి చేసి అణగదొక్కాలని భావించిందని ఆరోపించారు. 'వారు మాపై దాడి చేయడానికి ఎంచుకున్నారు..

# భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచిమరో పాట




టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.





## 20 నిముషాల పాటు వెంకీ సందడి

దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణెళిశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ




## రాజాసాబ్‌కు రిలీజ్ కష్టాలు లేవు




పీపుల్ మీడియా అధినేత విశ్వప్రసాద్

బాలకృష్ణ 'అఖండ 2' సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా, ఆ సినిమా అనూహ్యంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుందేమో అన్న ఆందోళన సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచి వాయిదాలు పడుతూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ఎ÷ఎజ ఎంట్టంల్గ÷న్మెంట్ సంస్థ, 'రాజాసాబ్'లో తాము పెట్టిన 218 కోట్ల పెట్టుబడికు సంబంధించిన ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్దిష్ట టైమ్‌లైన్‌లో పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. ఆ వివాదం అప్పటికి సద్దుమణిగినా, ఇప్పుడు అఖండ 2 సమస్యలతో మళ్లీ 'రాజాసాబ్' రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఓ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న పెట్టుబడులన్నీ క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా పూర్తి చేశాం. కొద్దిపాటి వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ జరిగే సమయానికి అవి కూడా క్లియర్ అవుతాయి.

'రాజాసాబ్' సంక్రాంతికి ఎటువంటి సందేహం లేకుండా రిలీజ్ అవుతుంది,' అని అన్నారు.

సినిమాల రిలీజ్‌కు చివరి నిమిషంలో అడ్డంకులు సృష్టించడం వల్ల బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్స్ మొత్తం వేలాది కుటుంబాలు నష్టంలో పడుతాయి. భవిష్యత్తులో థర్డ్ పార్టీ వ్యక్తులు ఇలాంటి అంతరాయాలు కలిగించకుండా కఠినమైన చట్టపరమైన మార్గదర్శకాలు అవసరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న 'రాజాసాబ్'ను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తుండగా, ప్రభాస్ కొత్త అవతారంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాత

## అకండ-2కు తొలగిన అడ్డంకులు

12న విడుదలకు మార్గం సుగమం:

తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు. 'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం




## మీరు ఊహించని మరో చీకటి ప్రపంచం

మరో హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లా పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి.కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్‌ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి. సౌండ్ డిజైన్ హార్రర్ సినిమాలకు ఎంత ముఖ్యమో ఈ సినిమా సౌండ్ డిజైనింగ్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తుందేమో అనిపిస్తుంది. డిసెంబర్ 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.



Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.